**బండసర్ జైన్ దేవాలయం**

నెయ్యితో నిర్మించిన బండసర్ జైన్ దేవాలయం రాజస్థాన్‌లోని బికనీర్‌లో ఉంది. బండన ఓస్వాల్ అనే వ్యాపారి దీన్ని నిర్మించారు. జైన మతానికి చెందిన ఐదో తీర్థంకరుడు సుమతి నాథ జ్ఞాపకార్థం దీన్ని నిర్మించారు. స్కైవాక్ గ్లాస్ బ్రిడ్జి: రాముడి ధనస్సు రూపంలో ఉండే స్కైవాక్ గ్లాస్ బ్రిడ్జిను ఉత్తరప్రదేశ్‌లోని చిత్రకూట్‌లో ప్రారంభించారు. అక్కడ ఉన్న జలపాతంలో దీన్ని నిర్మించారు. ఆ రాష్ట్రంలో ఇదే స్కైవాక్ బ్రిడ్జి. పర్యాటక రంగ ప్రోత్సాహానికి దీన్ని నిర్మించారు.

## అంతర్జాతీయం

**డస్ట్‌లిక్**

- భారత్, ఉజ్బెకిస్థాన్‌ల మధ్య ఐదో విడత డస్ట్‌లిక్ విన్యాసాలు ఉజ్బెకిస్థాన్‌లోని టెర్మెజ్ జిల్లాలో ఏప్రిల్ 15న ప్రారంభమయ్యాయి. ఇవి 28 వరకు కొనసాగుతాయి. అలాగే ఉజ్బెకిస్థాన్ అకాడమీ ఆఫ్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్‌లో ఒక హైటెక్ ఐటీ ప్రయోగశాలను భారత్ ప్రారంభించింది. యుద్ధ రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు ఆ దేశానికి భారత్ ఈ సాయం చేసింది.



**ఐరాస ఆర్థిక సామాజిక వ్యవహారాల సంస్థ**

- సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో అభివృద్ధి చెందుతున్న దేశాలు నిధుల కొరతను ఎదుర్కొంటున్నాయని న్యూయార్క్ కేంద్రంగా పనిచేసే ఐక్యరాజ్య సమితి ఆర్థిక సామాజిక వ్యవహారాల శాఖ పేర్కొంది. ఆ దేశాలకు కనీసంగా 2.5 ట్రిలియన్ డాలర్ల నుంచి 4 ట్రిలియన్ డాలర్లు సమకూర్చాలని పేర్కొంది. పన్ను సామర్థ్యం పెంచడం ద్వారా ఈ మొత్తాన్ని పొందవచ్చని సూచించింది.

**ప్రపంచ వాణిజ్య సంస్థ**

- డిజిటల్ సేవల ఎగుమతిలో 2023 సంవత్సరానికి భారత్ చైనాను అధిగమించిందని ప్రపంచ వాణిజ్య సంస్థ తన తాజా నివేదికలో పేర్కొంది.

**వోస్ట్రో ఖాతా**

- మయన్మార్ నుంచి పప్పుధాన్యాలు కొంటున్న వారికి కొత్త చెల్లింపు విధానాన్ని ఆ దేశం అందుబాటులోకి తెచ్చింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లోని వోస్ట్రో ఖాతా ద్వారా నేరుగా రూపాయిల్లో లేదా క్యాట్ (మయన్మార్ కరెన్సీ)లో చెల్లింపులు చేసేందుకు వీలు కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది.

**ఇరాన్**

- క్షిపణులు, డ్రోన్లతో ఏప్రిల్ 14న ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడులకు దిగింది. సిరియాలోని డమాస్కస్‌లో ఇరాన్ రాయబార కార్యాలయంపై ఇజ్రాయెల్ దాడి చేసినందుకు ప్రతిదాడికి దిగామని ఇరాన్ పేర్కొంది.



**క్యూఎస్ ర్యాంకింగ్**

- క్యూఎస్ ప్రపంచ విశ్వవిద్యాలయాల ర్యాంకింగ్‌లో భారత్ నుంచి 69 విద్యాసంస్థలకు చోటు దక్కింది. ఈ సూచీలో ప్రపంచంలో మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అగ్రస్థానంలో ఉంది. ఈ సంస్థ ఇందులో ప్రథమ స్థానం దక్కించుకోవడం ఇది వరుసగా 12వ సారి. భారత దేశం నుంచి జవహర్‌లాల్ యూనివర్సిటీ ప్రపంచ ర్యాంకింగ్‌లో 20వ స్థానంలో ఉంది. ఐఐటీ బాంబే 149వ స్థానంలో నిలిచింది.

**మాలీ**

- రాజకీయ పార్టీలు, వాటి అనుబంధ సంస్థలపై ఎలాంటి కథనాలు రాయకూడదని మాలీ దేశం మీడియాను ఆదేశించింది.

**నైజీరియా**

- మెనింజైటిస్‌ను కట్టడి చేసేందుకు ప్రపంచంలో తొలిసారి నైజీరియా వ్యాక్సిన్‌ను ప్రవేశపెట్టింది. ఏ, సి, డబ్ల్యు, వై, ఎక్స్ అనే ఐదు రకాలను ఈ వ్యాక్సిన్ నిరోధించగలుగుతుంది.

**జింబాబ్వే**

- జింబాబ్వే, జాంబియా దేశాల సరిహద్దుల వద్ద కరీబా సరస్సు ఉంది. ఇది ప్రపంచంలో అతిపెద్ద కృత్రిమ సరస్సు. దీని సామర్థ్యంలో కేవలం 13.52 శాతం మాత్రమే నీళ్లు ఉన్నాయని గుర్తించారు. ఎల్‌నినో ప్రభావంతో ఈ పరిస్థితి ఏర్పడింది.

**ఇటలీ**

- అగ్నిపర్వత సుడిగుండ వలయాలను ఎట్నా అగ్నిపర్వతం ఇటీవల ఏర్పర్చింది. ఈ పర్వతం ఇటలీలో ఉంది. ప్రపంచంలో క్రియాశీల అగ్నిపర్వతాల్లో ఇది ఒకటి.

**అమెరికా**

- చంద్రగ్రహానికి సంబంధించి ఒక ప్రామాణిక సమయాన్ని ఏర్పాటు చేయాలని నాసాను అమెరికా అధికారికంగా సూచించింది. ప్రస్తుతం వేర్వేరు అంతరిక్ష పరిశోధన సంస్థలు, వేర్వేరు కాలాలను వినియోగిస్తున్నాయి. ప్రైవేట్ సంస్థలు సైతం భిన్నంగా వినియోగిస్తుండటంతో శాస్త్ర పరిశోధనలో ఇబ్బందులు వస్తున్నాయి. వీటిని అధిగమించేందుకు ఈ చర్య చేపట్టారు.

## రోజులు- ప్రాధాన్యతలు

**ఏప్రిల్ 18**

- వరల్డ్ హెరిటేజ్ డే. ఇతివృత్తం- వైవిధ్యాన్ని ఆవిష్కరించడం, అనుభవాన్ని పొందడం




**ఏప్రిల్ 17**

- ప్రపంచ హీమోఫిలియా రోజు. ఇతివృత్తం- అందరికీ సమాన స్థాయిలో అందుబాటు.. రక్త స్రావానికి సంబంధించిన అన్ని రోగాలకు చికిత్స.

**ఏప్రిల్ 15**

- ప్రపంచ కళల దినోత్సవంగా జరుపుతారు. ఈ ఏడాది ఇతివృత్తం 'భావ వ్యక్తీకరణ తోట: కళలతో సమాజ హితం'

**ఏప్రిల్ 14**

- ప్రపంచ క్వాంటమ్ రోజుగా నిర్వహిస్తారు. క్వాంటమ్ సైన్స్ అండ్ టెక్నాలజీ గురించి ప్రపంచానికి అవగాహన కల్పించేందుకు ఉద్దేశించింది.

**ఏప్రిల్ 14**



- అంబేద్కర్ జయంతి. ఇదే రోజును సమతా దినోత్సవంగా కూడా జరుపుతారు. భారత రాజ్యాంగ పరిషత్తులోని ముసాయిదా కమిటీకి ఆయన నేతృత్వం వహించారు. అస్పృశ్యత నివారణకు ఎంతో కృషి చేశారు.

**ఏప్రిల్ 13**

- ఏటా ఏప్రిల్ 13న సియాచిన్ రోజుగా నిర్వహిస్తారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన యుద్ధ క్షేత్రం ఇది. పాకిస్థాన్ ఆక్రమించుకోగా, 1984లో ఆపరేషన్ మేఘదూత్‌తో భారత సైనికులు మళ్లీ దక్కించుకున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 13 నాటికి ఈ సంఘటన పూర్తయి 40 సంవత్సరాలు అయ్యింది.

## క్రీడలు

**హైబ్రిడ్ పిచ్**

- దేశంలో తొలి హైబ్రిడ్ పిచ్‌ను హిమాచల్‌ప్రదేశ్‌లోని ధర్మశాలలో నిర్మించారు.



సహజ గడ్డికి అదనంగా పాలిమర్ ఫైబర్‌ను అమరుస్తారు. దీనివల్ల మైదాన సిబ్బందికి మేలు జరగడమే కాకుండా, ఆటగాళ్ల పాదాలకు ఒత్తిడి కూడా తగ్గుతుంది.

**క్యారమ్స్ టైటిల్**

- జాతీయ మహిళల క్యారమ్ టైటిల్‌ను రష్మి కుమారి 12వ సారి గెలుచుకుంది.

**మేరీకోం**

- 2024 పారిస్‌లో నిర్వహించనున్న ఒలింపిక్స్‌కు మేరీకోం చెఫ్ డీమిషన్‌గా గతంలో నియమితులయ్యారు. అయితే వ్యక్తిగత కారణాల వల్ల ఆమె ఈ బాధ్యతల నుంచి తప్పుకొన్నారు.

**ఇస్రో**

- 2030 నాటికి స్పేస్ డెబ్రిస్ లేకుండా చేయాలని ఇస్రో లక్ష్యంగా నిర్ణయించుకుంది. స్పేస్ డెబ్రిస్ అంటే అంతరిక్ష వ్యర్థంగా చెప్పుకోవచ్చు. కాలం చెల్లిన ఉపగ్రహాలు, వైఫల్య ప్రయోగాలకు సంబంధించినవన్నీ స్పేస్ డెబ్రిస్‌గా భావిస్తారు. 42వ ఇంటర్ ఏజెన్సీ స్పేస్ డెబ్రిస్ కో ఆర్డినేషన్ కమిటీ వార్షిక సమావేశంలో ఈ మేరకు నిర్ణయించారు.

**పునరుత్పాదక శక్తి పార్క్**

- ప్రపంచంలోనే అతిపెద్ద పునరుత్పాదక శక్తి పార్క్‌ను గుజరాత్‌లోని కచ్ జిల్లాలోని కవ్‌డాలో అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ సంస్థ నిర్మిస్తుంది.



**ష్రింక్‌ఫ్లేషన్**

- ప్రస్తుతం ఉన్న వస్తువుల ధరలు ఏ

## జాతీయం

మాత్రం పెరగకుండా, ఆ ఉత్పత్తికి సంబంధించిన పరిమాణాన్ని తగ్గించడాన్నే ష్రింక్‌ఫ్లేషన్ అంటారు. ఉదాహరణకు రూ.10కి ఒక చిప్స్ ప్యాకెట్ అనుకుంటే ధర పెంచకుండా, అందులో ఇచ్చే చిప్స్‌ను తగ్గించడం, ఎఫ్ఎంసీజీ సంస్థలు ష్రింక్‌ఫ్లేషన్‌కు పాల్పడవచ్చని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడ్డారు.

**గ్రీన్ క్రెడిట్ ప్రోగ్రామ్**

- గ్రీన్ క్రెడిట్ ప్రోగ్రామ్‌లో దేశంలో మధ్యప్రదేశ్ అగ్రస్థానంలో ఉంది. ఈ కార్యక్రమాన్ని 2023, అక్టోబర్ 13న ప్రారంభించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా దీన్ని అమలు చేస్తున్నారు. పర్యావరణ అనుకూల విధానాలు అవలంబించిన వాళ్లకు నగదు రూపంలో లాభం చేకూరుతుంది.

**విండ్ ఫాల్ ట్యాక్స్**

- పెట్రోల్‌పై విండ్ ఫాల్ ట్యాక్స్‌ను భారత ప్రభుత్వం పెంచింది. ఏప్రిల్ 16 నుంచి అమల్లోకి వచ్చింది. మెట్రిక్ టన్నుకు రూ.6800 నుంచి రూ.9600కు పెంచారు.

**విద్యుత్ డంప్ ట్రక్**

- ఎస్‌కేటీ105ఈ అనే పేరుతో ఒక ఎలక్ట్రిక్ డంప్ ట్రక్‌ను సాని ఇండియా అనే సంస్థ



తయారు చేసింది. ఈ తరహా వాహనం అందుబాటులోకి రావడం ఇదే ప్రథమం. మైనింగ్, నిర్మాణ రంగంలో వివిధ పరికరాలను తయారు చేయడంలో పేరున్న సంస్థ సాని ఇండియా.

**వృద్ధి రేట్లు**

- భారత వృద్ధి రేటును అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ సవరించింది. 2024-25 సంవత్సరానికి 6.8 శాతం వృద్ధి రేటును నమోదు చేయనుందని పేర్కొంది. గతంతో పోలిస్తే 30 బేసిస్ పాయింట్లు వృద్ధి రేటును పెంచింది. దేశీయంగా ఉన్న డిమాండ్ వల్ల ఈ వృద్ధి రేటు ఉండనుందని పేర్కొంది. అలాగే జెనీవా కేంద్రంగా పనిచేసే యునైటెడ్ నేషన్ కాన్ఫరెన్స్ ఆన్ ట్రేడ్ అండ్ డెవలప్‌మెంట్ కూడా వృద్ధి రేటుకు సంబంధించి నివేదికను విడుదల చేసింది. 2024 ఆర్థిక సంవత్సరంలో భారత్ 6.5% సాధించనుందని వెల్లడించింది.

## వార్తల్లో వ్యక్తులు

**నరేంద్ర మోదీ**

- న్యూస్‌వీక్ కవరేజీపై నరేంద్రమోదీ చిత్రాన్ని ముద్రించనున్నారు. ఇందిరాగాంధీ తర్వాత ఒక భారత ప్రధాని చిత్రం ఇందులో ప్రచురించడం ఇదే తొలిసారి.

**గోపి తోటకూర**

- అంతరిక్షంలోకి పర్యాటకుడిగా గోపి తోటకూర వెళ్లనున్నారు. ఈ ఘనతను దక్కించుకున్న తొలి భారతీయుడు. బ్లూ ఆరిజన్ అనే సంస్థ చేపట్టనున్న ఎన్ఎస్-25 మిషన్‌లో ఆయన ప్రయాణించనున్నారు. గోపి విజయవాడకు చెందిన వ్యక్తి.



**అనిరుద్ధ బోస్**

- జాతీయ న్యాయ అకాడమీకి కొత్త డైరెక్టర్‌గా సుప్రీంకోర్ట్ న్యాయమూర్తి అనిరుద్ధ బోస్ నియమితులయ్యారు.

**లీ సెన్ లూంగ్**

- రెండు దశాబ్దాలుగా సింగపూర్ ప్రధానిగా పనిచేస్తున్న లీ సెన్ లూంగ్ తన పదవికి రాజీనామా చేశారు. మే 15 నుంచి ఇది అమల్లోకి రానుంది. డిప్యూటీ ప్రధానిగా ఉన్న లారెన్స్ వోంగ్ బాధ్యతలను చేపట్టనున్నారు.

**అనురాగ్ కుమార్**

- సీబీఐ జాయింట్ డైరెక్టర్‌గా అనురాగ్ కుమార్ నియమితులయ్యారు.

**జగ్జీత్ పవడియా**

- ఇంటర్నేషనల్ నార్కోటిక్స్ కంట్రోల్ బోర్డ్‌కు జగ్జీత్ పవడియా ఎన్నికయ్యారు. ఈ సంస్థకు ఆమె ప్రాతినిధ్యం కలిగి ఉండటం ఇది మూడోసారి.

**లోకేశ్ ముని**

- 'అమెరికా ప్రెసిడెంట్స్ వలంటీర్ సర్వీస్ అవార్డ్-2024'ను జైన మతాచార్యుడు లోకేశ్ ముని అందుకున్నారు. 2003లో నాటి అమెరికా అధ్యక్షుడు బుష్ ఈ అవార్డును ఏర్పాటు చేశారు.

**లిండి కెమెరాన్**

- లిండి కెమెరాన్ భారత్‌లో యూకే హై కమిషనర్‌గా రానున్నారు. ఆ దేశం నుంచి భారత్‌కు రాయబారిగా రానున్న తొలి మహిళ ఆమె. గతంలో ఆమె యూకే జాతీయ సైబర్ భద్రతా కేంద్రానికి సీఈవోగా పనిచేశారు.

**గగన్‌దీప్ కంగ్**

- కెనడా అందించే 2024 జాన్ డిర్క్స్ గైర్డ్‌నర్ గ్లోబల్ హెల్త్ అవార్డ్ భారత పరిశోధకురాలు గగన్‌దీప్ కంగ్‌కు లభించింది. వైద్య రంగంలో ఆమె చేసిన పరిశోధనకు ఈ అవార్డు దక్కింది.

**రామ్‌చరణ్**

- ప్రముఖ నటుడు రామ్‌చరణ్‌కు వేల్స్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది.

**క్రిస్టలినా జార్జీవా**

- అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థకు క్రిస్టలినా జార్జీవా మేనేజింగ్ డైరెక్టర్‌గా ఎంపికయ్యారు. 2024 అక్టోబర్ 1 నుంచి ఆమె పదవీ కాలం అమల్లోకి వస్తుంది. ఐదు సంవత్సరాల పాటు ఆమె ఈ పదవిలో కొనసాగుతారు. ఆమె బల్గేరియా దేశానికి చెందిన వ్యక్తి.

**అద్వైత నాయర్**



- 2024 యువ ప్రపంచ నాయకత్వ అవార్డును అద్వైత నాయర్‌కు ప్రపంచ ఆర్థిక వేదిక ప్రకటించింది. ఆమె నైకా ఫ్యాషన్ సహ వ్యవస్థాపకురాలు, సీఈవో.

వి. రాజేంద్ర శర్మ
ఫ్యాకల్టీ
9849212411

